15

విషయము నెం.746 :

:- గురజాడ కళాక్షేత్రములో నక్షత్రశాల నిర్మాణము గూర్చి.

ఎజెండా నోటు :

యు.4-86లో భూమిని 1983వ సంవత్సరములో నగరాభివృద్ధి సంస్థచే గురజాడ కళాక్షేత్రము నిర్మాణము కొరకు కొనుగోలు చేయబడినది. ఈ క్రింది పథకముల నిర్మాణము గురజాడ కళాక్షేత్రములో కలవు.

1. బహిరంగ ప్రదర్శన శాల.
2. ప్రదర్శన శాల.
3. కళా విజ్ఞాన సముదాయము
4. నక్షత్ర శాల.

మొదటి దశలో నగరాభివృద్ధి సంస్థ వారిచే రూ.130/- లక్షల ఖర్చుతో బహిరంగ ప్రదర్శన శాల నిర్మాణము చేపట్టబడినది. ఆ పథకము నిర్మాణము చురుకుగా సాగుచున్నది.

యిప్పుడు గురజాడ కళాక్షేత్రము ఆవరణలోనే నక్షత్ర శాల నిర్మాణమును చేపట్టుటకు ప్రతిపాదించబడినది. విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు మెసర్సు సి.జడ్. ఇన్‌స్ట్రుమెంట్సు ప్రైవేటు లిమిటెడ్ వారితో చర్చలు జరిపి 8 మీటర్ల వ్యాసము గల ఆకాశము నంటు ప్రొజెక్టర్ల నిర్మాణము ఖర్చు 80 - 100 మంది చూచుటకు క్రింది విధముగా ఉండునని అంచనా వేసినారు

| | | | |
|---|---|---|---|
| ప్రొజెక్టరు ఖర్చు | : | రూ. | 13-00 లక్షలు. |
| నక్షత్ర శాల భవన నిర్మాణపు ఖర్చు. | : | రూ. | 25-00 లక్షలు |
| నీటి సరఫరా, పారిశుద్ధ్యము, విద్యుదీకరణ, ఎయిర్ కండిషనింగ్, లాండు స్కేపింగు వగైరా | : | రూ. | 12-00 లక్షలు |
| మొత్తం. | : | రూ. | 50-00 లక్షలు |

నక్షత్ర శాల ఉపయోగము బహుళ విజ్ఞానము మరియు ఖగోళ శాస్త్రములో కుతూహలము కలుగజేయు ప్రత్యేకమైన విషయము మరియు అది ఒక పాఠశాల, చిత్రశాల, యివి అన్నియు ఒకేదానిలో ఉన్నవి. ఆకాశము క్రింద ఉన్న ఒక సమావేశ ప్రాంగణము. అందు గ్రహములు సెటలు.

అభివృద్ధి చెందిన దేశములలో నక్షత్రశాలలు విద్యా సంస్థలలోను, శాస్త్ర విజ్ఞానమునకు విశేషముగా ఉపయోగించెదరు.

వివిధ రకములైన ఖగోళ పరిశోధనలకు నక్షత్రశాల గొప్ప కేంద్రము. చాలా మంది నక్షత్రశాలలోని నక్షత్రములను చూచుటకు కుతూహల పడినను వారు బైట యితరులు చెప్పినవి వినుటయో, పుస్తకములు చదివియో ప్రపంచములోని వింతలను రోదసి పరిశోధనలను వినుచున్నారేగాని, వారి కుతూహలము తీరు సమాచారము ఎక్కడ దొరుకునో

16

- 2 -

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో ఎచ్చటనూ నక్షత్రశాల లేదనుట వాస్తవము. అందుచే ఈ ప్రాంతములోని ప్రజల సౌకర్యార్థము విశాఖపట్నంలో నక్షత్రశాల నెలకొలుపుట ఆదర్శప్రాయముగా నుండును.

నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు వారు తే/05-05-1989దిన హడ్కో, బెంగుళూరు వారితో చర్చలు జరుపగా వారు ఈ పథకమునకు ఋణ సహాయము అందించుటకు అంగీకరించినారు. ఈ పథకము వలన ఆర్థికముగా నగరాభివృద్ధి సంస్థకు వనరులు చేకూరును.

గురజాడ కళాక్షేత్రములో రూ.50-00 లక్షల ఖర్చుతో హడ్కో ఋణ సహాయముతో నక్షత్రశాల నిర్మించుటకు ఆమోదమునకై విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందుంచబడినది.

7. 746 Approved.

[signature] 12/5/89.